నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీ హరి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభను జర్నలిస్టులు జయప్రదం చేయాలి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 150 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 28 మే 2025

## భూ భారతి

# పేద రైతులకు చుట్టం

- ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. వివరాలు 2లో

## ఉగ్రవాద ముల్లునే

# ఏరిపడేస్తాం

- 1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే
- పివోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ



**గాంధీనగర్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ.5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి వివరాలు 2లో

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?



## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



## ఘనంగా పద్మ పురస్కారాలు

### - అవార్డులు అందుకున్న శోభన, మందకృష్ణ



**న్యూఢిల్లీ, 27(పీసీడబ్ల్యూ న్యూస్):**దిల్లీలో 'పద్మ' పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను వివరాలు 2లో

# 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు

### - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** రాజీవ్ యువవికాసంపై తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క సమావేశం నిర్వహించారు. జూన్ 2 నుంచి 9 వరకు రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు- భట్టి విక్రమార్క వెల్లడించారు. జూన్ 15 తర్వాత రాజీవ్ యువ వికాసం యూనిట్ల గ్రౌండింగ్ ఉంటుందని, అక్టోబర్ 2 నాటికి 5లక్షల మందికి దశలవారీగా లబ్ధి చేకూరేలా ప్రణాళిక వేసినట్లు- తెలిపారు. తొలి విడతలో రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు- మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి అవకాశల కల్పన కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజే యనున్నామని వెల్లడించారు. రూ. లక్ష లోపు యునిట్లకు మొదటి దశలో ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించినట్లు- తెలిపారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం సందర్భంగా రేవంత్ ప్రభుత్వం ఎంపి-కై-న లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందించనున్నట్లు- ప్రకటించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టు కున్న ప్రభుత్వం తమదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఒక వైపు ప్రభుత్వ ఉద్యోగాలను కల్పిస్తూనే.. మరో వైపు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. మొదటి విడతలో రూ. లక్ష లోపు యునిట్లకు ప్రొసిడింగ్స్ ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించిందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా రాజీవ్ యువ వికాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాసం నిలుస్తోందని, బడుగు బలహీన వర్గాలు, పేద యువత జీవితాల్లో రాజీవ్ యువ వికాసం వెలుగులు నింపనుందని వ్యాఖ్యానించారు.



## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

### ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్

**న్యూఢిల్లీ,27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ వివక్ష చూపు తోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభు త్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా వివరాలు 2లో



## సింగరేణి జాగృతి ఆవిర్భావం

### - కోఆర్డినేటర్లను నియమించిన కవిత

## ఈ మహానాడు చరిత్ర

# సృష్టించబోతోంది

- కడపలో తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నాం
- సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం
- ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం బాగా కలిసి వచ్చింది
- పీక కోస్తున్నా.. జై తెలుగుదేశంఅన్న చంద్రయ్య మనకు స్ఫూర్తి
- మహానాడు వేదికగా అధ్యక్షుడు చంద్రబాబు తొలి పలుకులు



**కడప,27(పీసీడబ్ల్యూ న్యూస్):** దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం వివరాలు 2లో

# ఏసిబి పేరుతో బెదిరింపులు

# ఘనంగా పద్మ పురస్కారాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రదానం చేశారు. సినీనటి శోభన పద్మభూషణ్ అందుకోగా.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. అలాగే, ఏపీ నుంచి వి.రాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. పద్మభూషణ్ అవార్డును కన్నడ నటుడు అనంత్ నాగ్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, జైశంకర్, కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషీ సహా పలువురు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులు సహా మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేయగా.. తాజాగా మరికొందరికి అవార్డులను అందజేశారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరు?



**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణ యించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ–టె–ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా–టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈ–టె–ల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ–సులు అందజేసింది.

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్‌ఎఫ్‌ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ– స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# ఎసిబి పేరుతో బెదిరింపులు

## - కఠిన చర్యలు తీసుకుంటామన్న డైరెక్టర్

**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** అవినీతి నిరోధకశాఖ అధికా రులమని ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ డైరెక్టర్ విజయ్ కుమార్ తీవ్రం గా హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని ఈ మోసగాళ్లు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారని తెలిసిందని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. ఇలాంటి మోసాలు తమ దృష్టికి వచ్చినట్టు ఆయన తెలిపారు. ఏసీబీ అధికారులు ఎవరూ కేసుల విషయంలో కానీ, ఇతర కారణాలతోనూ డబ్బులు డిమాండ్ చేయరని పేర్కొన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలోని టేకులపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఓ నకిలీ ఏసీబీ అధికారిపై కేసు నమోదైందని వెల్లడించారు. ఏసీబీ అధికారులుగా చెప్పుకొంటూ ఎవరైనా ఫోన్ చేస్తే ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే అప్రమత్తమై ఏసీబీ టోల్–ఫ్రీ నంబర్ 1064కు, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ డైరెక్టర్ హామీ ఇచ్చారు.

# భూభారతి పేద రైతులకు చుట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు– చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృథా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ– వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు–క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు–కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# ఉగ్రవాద ముల్లునే పెరికివేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు. ప్రపంచమంతా కరోనా, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక సంక్షోభాలు వంటి సవాళ్లను ఎదుర్కుంటున్నప్పటికీ భారతదేశం తన గమ్యాన్ని వదులుకోలేదని ఆయన అన్నారు. మన లక్ష్యం 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్. స్వాతంత్ర్యం పొందిన 100 సంవత్సరాల సందర్భంగా, మన దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టే లక్ష్యంతో ముందుకెళున్నామన్నారు. శాంతియుత సహజీవనం భారత్ లక్ష్యమని, కానీ, ఆ శాంతిని సవాలు చేస్తే, భారతదేశం తక్షణమే స్పందిస్తుందని, ఇది వీరుల భూమి అని మోదీ వెల్లడించారు.

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి



- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40–50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయి.భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీ–÷–నతో పాటు– పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. అయితే, వర్షం నీరు రోడ్డుపై చేరడంతో పలు చోట్ల భారీగా ట్రాఫిక్ అయింది. ఐటీ– సెక్టార్ ఏరియాలో ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఆదిలాబాద్, రాజన్నసిరిసిల్ల, మహబూబాబాద్, జగిత్యాల జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. రానున్న రెండురోజులు కూడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చిన ఐఎండీ తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాల్లో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. కొన్ని చోట్లు– ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉదయం నుంచి ఎండలో అల్లాడిపోయిన ప్రజలకు సాయంత్రానికి కొంత ఉపశమనం కలిగింది. వరంగల్ జిల్లాల్లో కూడా వర్షం కురిసింది. వరంగల్ సిటీ–, హనుమకొండ తోపాటు– వరంగల్ రూరల్ చుట్టు– పక్కల ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నర్సంపేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన సాధారణ వర్షం కురిసింది. తొలకరి వర్షాలతో రైతులు వ్యవసాయ పనులు చేపట్టారు. మరోవైపు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ, నేరడిగొండ, గడియత్నూర్ బజార్, సిరికొండ మండల్లాలో భారీవర్షం కురిసింది. భారీవర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహించాయి. రాజన్న సిరిసిల్లా జిల్లాలో కూడా వానలు పడ్డాయి. వేములవాడలలో దాదాపు రెండు గంటలపాటు– వర్షం దంచికొట్టింది. పలు కాలనీలు జలమయమయ్యాయి. 16 వవార్డు నీటము నిగింది.. దీంతో భక్తులకు చెందిన కారు, ఆటో పూర్తిగా వరదలో చిక్కుకుంది. భారీ వర్షాలతో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట నక్క వాగు భారీగా వరద నీరు చేరడంతో పొంగిపొర్లుతోంది. ఇక మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, మహబూబాబాద్, కొత్తగూడ మండలాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన వాన పడింది. జగిత్యాల జిల్లాలో కూడా మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కొడిమ్యాల, కొండగట్టు– పరిసర ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో భారీవర్షం అతలాకుతలం చేసింది. సుమారు రెండు గంటల పాటు– దంచికొట్టింది. దీంతో కొండగట్టు–లో భక్తులు ఇబ్బంది పడ్డారు. కొడిమ్యాల మండల కేంద్రం నుంచి సూరంపేటకు వెళ్లే దారిలో దమ్మాయిపేట స్టేజి వద్దగల పోతారం వాగు పొంగిపొర్లింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సూరంపేట – గంగారం తండాల మధ్య ఉండే పోతు చెరువు నుండి పెద్ద ఎత్తున నీటి ప్రవాహంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ప్రాంతంలో కట్ట మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజల ఆందోళన వ్యక్తం చేశారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

- కోఆర్డినేటర్లను నియమించిన కవిత



**హైదరాబాద్,మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ–బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించినట్లు– పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది

(మొదటి పేజీ తరువాయి)

కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమాణమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు. ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. అని సిఎం అన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సభను జర్నలిస్టులు జయప్రదం చేయాలి

**• హనుమకొండ జిల్లా కమిటీ**

**పరకాల, మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ సార్ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(H143) హనుమకొండ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల సభ గోడపత్రిక ను మంగళవారం పరకాల అమరదామం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్, రాజ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001



మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను,ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పేరుమాండ్ల వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ నాయకులు బొమ్మగాని ఆదర్శ్, దొమ్మటి శ్రీకాంత్, పరకాల యూనియన్ నాయకులు పరకాల,శాయం పేట ,నడికూడా మండలాల నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మనోహర్‌ను పరామర్శించిన నాగుర్ల

**పరకాల,మే 26(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాలలో సదాశివ ఫెర్టిలైజర్స్ ప్రోప్రైటర్ మనోహర్ అనారోగ్యంతో పరకాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నటువంటి తరుణంలో విషయాన్ని తెలుసుకున్నటువంటి లితెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**పరకాల, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (బుధవారం) 28.05.2025 రోజున మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమము నిర్వహించనున్నట్లు, కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 9666919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**• 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గానికి అనేక అభివృద్ధి పనులు తీసుకువచ్చారు • ఒక్క ఏడాదిలోనే రూ. 800కోట్లు తీసుకువచ్చి పనులు ప్రారంభించారు • పనిలేని వారు చేసే పసలేని మాటలను పట్టించుకోని మా టైం వేస్ట్ చేసుకోము • మా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే**

**హనుమకొండ, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గానికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా నాయకుడు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, జఫర్ గఢ్ మండలాలకు సంబందించిన 68మంది లబ్ధిదారులకు 32లక్షల 82వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ..కొంతమంది పనిలేని వారు చేసే పసలేని మాటలను పట్టించుకోని మా టైం వృధా





చేసుకోమని అన్నారు. గత 20ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు మన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారని అన్నారు. నియోజకవర్గం లో విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ దేవాదుల ద్వారా ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించేందుకు కాలువల అభివృద్ధి, 100పడకల అస్పత్రి నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా ఒక్క ఏడాది కాలంలోనే 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికే దక్కుతుందని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి వెంట సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణం, అప్రోచ్ రోడ్ల ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రిని, సంబంధిత శాఖ అధికారులను అనేక సార్లు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో అవసరమైన చోట అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ కమ్యూనిటీ హాల్లు, సెంట్రల్ లైటింగ్, రోడ్ల నిర్మాణానికి ఎంపీ నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఎవరెన్ని రకాలుగా మాట్లాడిన ఎవరు ఎం చేస్తున్నారనేది ప్రజలకు తెలుసని, మాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన పెన్షనర్లు



**హనుమకొండ, మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్లో సీజీహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ కడి యం కావ్య ఇటీవల కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు. త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలియజేసిందని ఆమె చెప్పారు. జిల్లాలో వెల్నెస్ సెంటర్ కోసం కృషి చేస్తున్న ఎంపీకి కేంద్ర ప్ర భుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పురాతన ఎల్లమ్మ విగ్రహాన్ని మహంకాళి విగ్రహంగా తప్పుడు ప్రచారం చేస్తున్న గ్రామ పెద్దలు!

**• మహంకాళి గుడిని రేణుక ఎల్లమ్మ గుడిగా నామకరణం చెయ్యాలి**

**• దేవత విగ్రహాన్ని శిల్పులు నిర్ధారణ చేసే వరకు గుడి నిర్మాణం ఆపాలి**

**• తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్**

**హనుమకొండ, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్ పర్తి గ్రామం 66 డివిజన్ పరిధిలో మెయిన్ రోడ్డు ను ఆనుకొని, గాంధీ చౌక్ సెంటర్ దగ్గర పురాతన కాలం నాటి గుడి శిథిలం కాగా ఆ గుడి పునర్ నిర్మాణం చేస్తూ ఆ గుడి లో వాస్తవంగా అమ్మవారి తల పైన నాగుపాము పడగ, ఒక చేతిలో దమూరకం, ఒక చేతిలో కుంకుమ భరణి, ఒక చేతిలో కత్తి, ఒక చేతిలో శూలం ధరించి స్పష్టంగా రేణుక ఎల్లమ్మ దేవత రూపంలో ఉన్నప్పటికీ గ్రామం లోని కొంతమంది పెద్దలు ఇది రేణుక ఎల్లమ్మ విగ్రహం కాదు! మహంకాళి విగ్రహం అని దానికి మహంకాళి గుడి గా



నామకరణం చేస్తూ గుడి నిర్మాణం చేపడుతున్నారనే సమాచారం మేరకు మంగళవారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, నేతలు నిర్మాణంలో ఉన్న గుడిని సందర్శించి అక్కడ ఉన్న విగ్రహాన్ని పరిశీలించి ఈ విగ్రహం ఖచ్చితంగా రేణుక ఎల్లమ్మ విగ్రహం అనే నిర్ధారణ చేయడం జరిగిందని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ అన్నారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. ఆ విగ్రహానికి రేణుక ఎల్లమ్మ దేవతకు ఉండవలసిన అన్ని రూపాలు ఉన్నవి అని, ఇక్కడ గ్రామ పెద్దలు, స్థానిక కార్పొరేటర్ కావాలని గౌడ కులస్థులను కించపరిచే



విదంగా వ్యవహరిస్తూ గౌడ కులస్థుల కుల దైవం అయినా రేణుక ఎల్లమ్మ దేవతను వక్రీకరించడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ఉన్న విగ్రహాన్ని పురావాస్తుశాఖ, దేవత విగ్రహాలు చేసే శిల్పులచే నిర్ధారణ చెయ్యంచాలని అప్పటి వరకు గుడి నిర్మాణం ఆపాలని లేని పక్షంలో రాష్ట్ర, జిల్లా గౌడ సంఘంల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తులో ఆందోళన చేపట్టుతాం అని, చట్ట పరంగా కూడ మీము ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘము రాష్ట్ర కన్వీనర్ జనగాం శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల లక్ష్మణ్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంతుల రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పులి మోహన్ గౌడ్, వల్లాల జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అన్న



ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ ప్రభు

మూడు దశాబ్దాలుగా తాను ఎంచుకున్న లక్ష్యం కోసం మడమతిప్పకుండా పోరాడుతున్న ఉద్యమానికి దక్కిన గౌరవం ఇది. ఎస్సీ వర్గీకరణయే లక్ష్యంగా మూడు దశాబ్దాలుగా మొక్కవోని దీక్షతో కొట్లాడుతూ–తన పోరాట పటిమతో ఎన్నో ప్రజా ఉద్యమాలకు మార్గదర్శిగా నిలిచిన ప్రజా ఉద్యమకారుడు–మాదిగ జాతి ఆత్మగౌరవ చిహ్నం గౌ:శ్రీ మందకృష్ణ మాదిగకి ప్రజా వ్యవహారాల విభాగం లో పద్మ శ్రీ అవార్డు వరించిన వేళ హృదయపూర్వక శుభాకాంక్షలు భారత రాష్ట్రపతి గౌ:శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ అవార్డు స్వీకరించిన గౌ:శ్రీ మందకృష్ణ మాదిగకి హృదయ పూర్వక శుభాభినందనలు మీ శ్రేయోభిలాషి ..అంబాల ప్రభాకర్ (ప్రభు)



# త్వరలో వరంగల్‌లో సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

**• వరంగల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ డా.కడియం కావ్య**

**• ఎంపీ డాక్టర్ కడియం కావ్య కృషితో దశాబ్దంగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు పరిష్కారం**

**• ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు**

**హనుమకొండ, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు. గత పార్లమెంట్ సమావేశాల్లో సైతం వరంగల్ లో వెల్ నెస్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారని ఎంపీ వివరించారు. వరంగల్‌తో సహా దేశవ్యాప్తంగా 22 కొత్త సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అదనపు కార్యదర్శి పోలీ సింగ్ లేఖ రాసారు. ఈ సెంటర్ల పనితీరును ప్రారంభించేందుకు అవసరమైన పోస్టుల సృష్టికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ) నుండి ఆమోదం లభించిందని లేఖ లో పేర్కొన్నారు . అయితే, ఈ ప్రతిపాదనను ఆర్థిక అనుమతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ (డీఓఈ)కు పంపగా, కొన్ని వివరణలు కోరుతూ ఫైల్ పంపారని ఎంపీకి అదనపు కార్యదర్శి వివరించారు. ప్రస్తుతం ఆరోగ్య





మంత్రిత్వ శాఖ ఈ స్పష్టీకరణలపై పనిచేస్తోందని ఈ విషయం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు, వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు కలగడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు. జిల్లాలో వెల్ నెస్ సెంటర్ కొరకు కృషి చేస్తున్న ఎంపి డా. కడియం కావ్యకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగ





**గంగాధర, మే 27(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధరం మండలంలోని మధురానగర్ లో ఈరోజు11వ అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మన దేశ ప్రధాని గారు సూచించిన సూచనల మేరకు 27/ 5 /2025 నుండి 21/6 /2025 (25 రోజులపాటు) గంగాధర ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో "ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగా" ని ఆసరా చేసుకుని ఉదయం 9 గంటలకు గ్రామపంచాయతీలో యోగా ప్రారంభించడం జరిగింది. ఇందులో హెూమియో వైద్యాధికారిని డాక్టర్ శ్రీవాణి గారు,యోగా శిక్షకురాలు సరస్వతి గారు ,ఫార్మసిస్ట్ సురేష్ గారు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ కారోబార్ భూపతి గారు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ మరియు ధ్యానం చేయడం జరిగింది. యోగ యొక్క ప్రాముఖ్యతని హెూమియో వైద్యురాలు మరియు యోగశిక్షకురాలు వివరించడం జరిగింది.

# దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్‌కు వినతి

**- బిఎస్‌పి మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యాల జంగయ్య**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మే 27,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి కీసర మండలం లోని గ్రామపంచ్చాయాతి లను మున్సి పాలిటీలో విలీనం చేసిన తరువాత ఆయా పంచాయాతిలల్లో అభివృద్ధి ఆగిపోయింది విది లైట్ల, డ్రైనేజి ఇంక ఇతర సమస్యల నిర్వాహణ పై పిర్యాదు చేయగా కమిషనర్ సానుకూలంగా స్పందించారు త్వరలోనే విది దీపాలు, డ్రైనేజి మరమ్మత్తులు చేయిస్తానని వాటికి కావలసిన నిధులకొరకు పై అధికారులకు అప్పుడే తెలియజేయడం జరిగిందని త్వరలోనే మంజూరుకు అనుమతి వస్తుందని వాటితో ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని బి ఎస్ పి మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యాల జంగయ్య అన్నరు, వినతి పత్రం ఇచ్చిన వారిలో బి ఎస్ పి మేడ్చల్ అసెంబ్లీ కార్యదర్శి మస్కె హనుమంతరావు ఉన్నారు

# మహమ్మద్ ప్రవక్త పై కించపరిచే వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై పిడి యాక్ట్ నమోదు చేయాలి..

**● నగర ఏసీపికి ఫిర్యాదు చేసిన ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు గులాం అహ్మద్, మాజీ కార్పొరేటర్ల డిమాండ్ ...**



**కరీంనగర్ జిల్లా, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇస్లాం ప్రియ ప్రవక్త మహనీయ మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, వీడియో ప్రసారం చేసిన హైదరాబాద్ కు చెందిన యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై, తక్షణమే అరెస్టు చేయాలని భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయకుండా, ఇలా విద్వేషాలు రగిల్చే వారికి గుణపాఠం వచ్చేలా పిడి యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర ఏసిపి ఎన్. వెంకటస్వామికి, మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ.. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు తాము ఈ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా, మహనీయ ఇస్లాం ప్రియ ప్రవక్త ముహమ్మద్ పై, కనీస అవగాహన లేకుండా, సోషల్ మీడియాలో ఫేమస్ కావడం కోసం తన యూట్యూబ్ వ్యూస్ పెరగడం కోసం, అసత్య ప్రచారానికి దిగి, అసభ్యకరమైన పదజాలాన్ని వినియోగించడని, ఇలాంటి చర్యలను ఎంఐఎం పార్టీ ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇతడు యూ న్యూస్ అనే యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతూ, మత ద్వేషాన్ని రెచ్చగొట్టేలా, ముస్లిం సమాజాన్ని అవమానపరిచేలా..ఇస్లాం చివరి ప్రియ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అశాస్త్రీయంగా, అవమానకరంగా మాట్లాడుతున్నాడని ఇతడికి తగిన గుణపాఠం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి డిజిపి కి, సిపికి విజ్ఞప్తి చేశారు. ఇతని వ్యాఖ్యలు కేవలం ముస్లింలనే కాకుండా, దేశంలోని మత సామరస్యాన్ని పూర్తిగా భంగపరచే ప్రమాదంలో నెట్టేలా ఉన్నాయని, చిలుక ప్రవీణ్ పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని వెంటనే కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ ఆతిన, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలిబాబా, అజర్ దబీర్, మాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మీ మంత్రి అభివృద్ధి ఎంత..??

**● బీజేవైయం నాయకుల డిమాండ్...**



**జమ్మికుంట,మే 27(పీ సీ డబ్ల్యూ న్యూస్):** బీజేవైఎం, జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, బిజేవైఎం, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ.. జమ్మికుంట రైల్వే స్టేషన్ యొక్క అభివృద్ధికి ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదన రైల్వే మంత్రి కి పంపినట్లు 22 మే రోజున స్వయంగా కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి వర్యులు బండి సంజయ్ అన్న గారు ప్రకటించింది మన అందరికీ తెలిసిందే, కానీ జమ్మికుంట కాంగ్రెస్ యువజన నాయకులు అవగాహన లేకుండా కేంద్ర మంత్రి చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చినట్లు కేవలం మీడియాలో తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని దీన్ని ఒక హాస్యాస్పద చర్యగా భావిస్తున్నాం అని విమర్శించారు, వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్ ను బండి సంజయ్ అన్న గారు తీసుకువచ్చింది కాంగ్రెస్ నాయకులకు కనపడటం లేదా, ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ప్రసాదం స్కీంలో భాగంగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాది అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్న తెలుపడం జరిగింది , హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సిసి రోడ్, డ్రైనేజీ, సానిటేషన్ కి నిధులు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుంది, ఇవ్వన్నీ నిజం కాదా అని ప్రశ్నించారు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వలేదని,15000 రైతుబంధు ,విద్యార్థినులకు స్కూటీ ,మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదని, రెండు వేల ఫింఛన్ నాలుగు వేలకు పెంచలేదని కనీసం ఒక కొత్త ఫింఛన్ కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు మొదటిసారి MLA ga గెలిచి మంత్రి పదవిలో ఉన్న ప్రస్తుత జిల్లా మంత్రి గారు ఏం అభివృద్ధి చేశారో ,గెలిచి మంత్రి పదవి వచ్చిన తర్వాత ఇంతవరకు నియోజకవర్గానికి ఎందుకు రాలేదు దీనికి యువజన కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారుసిరియాల విజయ్, శ్రీవర్తి అఖిల్,పసునుటిశివ నాగరాజు, శ్రీవర్తి ప్రవీణ్, గణేష్, శ్రీనివాస కార్తీక్, శివ, అరవింద్ పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్, కాలనీ ప్రజల అవసరాల కోసం బోర్ వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్..

**● బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు**





**తిమ్మాపూర్,మే27(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా వర్ధంతి వేడుకలు




**చిట్యాల, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ ఆద్వర్యంలో జరిగిన ఉప రమాబాయి అంబేద్కర్.. గారి వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య విచ్చేసి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశ ప్రజలు బహుజన బిడ్డల కోసం తన బిడ్డల ప్రాణాలను త్యాగం చేసిన మాతృమూర్తి అని కొనియాడారు. తన భర్త భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను సిద్ధాంతాలను భావజాలాన్ని ముందుకు తీసుకెళుతు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన గొప్ప త్యాగమూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ABSF జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, అంబేద్కర్ యువజన సంఘం మండల మాజీ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ నాయకులు అంబేద్కర్ వాదులు పాముకుంట్ల చందర్ గుర్రం సుస్రత్ రేనుకుంట్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లను పెంచే దిశగా కృషి చేయాలి

**● ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చింతా**

**● ఉపాధ్యాయుల శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం ను సందర్శించి సెలవు రోజుల్లో కూడా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు శిక్షణ శిబిరాలకు రావడం అభినందనీయం అని ఆయన కొనియాడారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల ఉంది, విద్యా బోధనా ఫలితాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల కృషితో ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా చేసిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండే విధంగా కృషి చేయాలి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే ప్రణాళికలు తయారు చేసుకోవాలి అని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి అని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల పాత్ర ప్రధాన భూమిక పోషిస్తుంది. ఈ పోటీ తత్వంలో మీయొక్క అనుభవాన్ని రంగరించి విద్యార్థులకు మంచి బోధన అందించాలి అని వారు కోరారు. గతంలో బడికి రాని విద్యార్థులను ఇంటి వరకు వెళ్ళి ఎందుకు రావడం లేదని అడిగే వారు, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ పాఠశాల ప్రచారాన్ని పెంచాలి. పాఠశాల అభివృద్ధిలో ప్రధానోపాధ్యుల పాత్ర కీలకం. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలి.కార్యక్రమంలో జిల్లా పాఠశాల విద్యాధికారి వెంకటేశ్వర్లు, మాజీ సి డి సి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి , మండల విద్యాధికారి విద్యాసాగర్,పట్టణ కార్యదర్శి నర్సింలు, మాజీ కౌన్సిలర్ రామప్ప, ఎర్రోళ్ల చిన్న, మల్లేశం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మంచి నేతను కోల్పోయాం

**● బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు**

**● మదన్‌లాల్ మృతదేహం వద్ద బిజెపి నేతల నివాళి**

**ఖమ్మం, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జిల్లాలో గిరిజన వర్గానికి చెందిన మంచి నేతను కోల్పోయామని బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్‌లాల్ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందిన విషయం తెలియగానే పార్టీ శ్రేణులతో కలిసి నెల్లూరి కోటేశ్వరరావు ఖమ్మం నగరంలోని కోర్టు ఎదురుగా ఉన్న మదన్‌లాల్ నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు కుంగిపోకుండా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేసేలా శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వెల్లడిరచారు. మదన్‌లాల్ మృతదేహానికి ఈ సందర్భంగా కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు మందడపు సుబ్బారావు, నున్నా రవి కుమార్, జ్వాలా నర్సింహారావు, అల్లిక అంజయ్య, రవి రాథోడ్, కుమిలి శ్రీనివాస్, కందుల శ్రీక్రిష్ణ, రాఘవ తదితరులు పాల్గొన్నారు.**మదన్‌లాల్ మృతికి సుధాకర్‌రెడ్డి సంతాపం...** వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మృతి పట్ల బిజెపి జాతీయ నాయకులు, మాజీ శాసనమండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమం కోసం రాజకీయాల్లోకొచ్చిన మదన్‌లాల్ వైరా శాసనసభ్యునిగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం తాజా మాజీ సర్పంచ్లను పోలీసులు అరెస్టు చేయడం అన్యాయం






**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, మే 27(పీసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు ప్రజా భవన్ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సురివి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కార్యక్రమం ఈరోజు మంగళవారం ప్రజావాణి కార్యక్రమంలో వినపత్రం అందజేసే కార్యక్రమాన్ని పిలుపునివ్వడం జరిగింది నిన్న రాత్రి నుంచి పోలీసులు సర్పంచ్ల ఇండ్ల దగ్గర కాపువాసి అరెస్టు చేయడం ఇది చాలా దురదృష్టకరం ఎందుకంటే శాంతియుతంగా గాంధీ మార్గంలో పెండింగ్ బిల్లుల పరిష్కారం ప్రభుత్వం చేయాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం చేయకపోవడంతో సర్పంచులను అర్ధరాత్రి అరెస్టు చేసి నిర్బంధించడం.సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలి. వినతి పత్రాలు అందజేయడం కూడా పాపమేనా . ఎంతోమంది సర్పంచులు అభివృద్ధి పనులు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్ది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుని మరణిస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు ప్రజా పాలన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 153 కోట్లు ప్రకటిస్తున్నామని చెప్పి పెండింగ్ బి ల్లులు సర్పంచులకు అందలేదు కేవలం కాంట్రాక్టర్లకు ఎస్ డి ఎఫ్ బిల్లులు విడుదల చేసి అవి సర్పంచ్ల పెండింగ్ అనడం అన్యాయం అవివేకం అవాస్తవం ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలలో తీర్మానాలు ఎంబి రికార్డ్ చేసి ఏఈ డిఈ తో రికార్డ్ చేయించి చెక్ మేజర్ చేయించి ఉన్నవి వాటిని వెంటనే గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ ఎస్ ఎఫ్ సి నిధులు ప్రభుత్వం విడుదల చేయాలని పలుసార్లు కోరిన మా పరిష్కారం చూపకపోవడంతో పైగా అరెస్టులు చేసిన మంచిదే కానీ సమస్య పరీక్షారం కావాలి.ఇప్పటికైనా ప్రభుత్వం పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క గారు పెండింగ్ బిల్లులపై సమీక్ష సమావేశం పెంచాలని కోరుతున్నాం. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరస్ట్ చేయడం చాలా బాధ కరం మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య,మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్,నేదునూరి సర్పంచ్ వడ్లూరి శంకర్ సర్పంచుల కుటుంబాల సమస్యలు పరిష్కారం కావాలి. అని అన్నారు

## హుజురాబాద్‌లో గంగోని కుంట భూ కబ్జాలపై ఇరిగేషన్ అధికారుల విచారణ

● కబ్జాలు వాస్తవమేనని నిర్ధారణ





**హుజురాబాద్,మే 27(పీసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్న గంగోని కుంట శిఖం భూముల కబ్జాలపై ఇరిగేషన్ అధికారులు విచారణ జరిపి, కబ్జాలు వాస్తవమేనని నిర్ధారించారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు ఇరిగేషన్ ఏఈలు సునీత, ప్రీతి తెలిపారు. ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ ఫిర్యాదు మేరకు మంగళవారం ఈ విచారణ జరిగింది.గత 15 సంవత్సరాలుగా సర్వే నంబర్ 2477లో 12 ఎకరాల 16 గుంటలు ఉండాల్సిన గంగోని కుంట శిఖం భూమి ప్రస్తుతం ఆరు ఎకరాలు కూడా లేదని, పక్కనే సొంత భూమి ఉన్న కొందరు వ్యక్తులు తమ సర్వే నంబర్లు వేసి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకుని కుంట భూమిని ఇష్టానుసారం కబ్జా చేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.**డిమాండ్లు:** ఈ సందర్భంగా కొలిపాక సమ్మయ్య ముదిరాజ్ పలు డిమాండ్లు చేశారు:కబ్జాదారులను గుర్తించి వారిపై నాన్–బెయిలబుల్ కేసులు నమోదు చేయాలి.కబ్జాకు గురైన శిఖం భూములు, వరంగల్ రోడ్డు పక్కన ఉన్న చిలుకావాగు, జమ్మికుంట రోడ్డు పక్కన ఉన్న చెరువుల కట్టుకాలువలను రికవరీ చేయాలి.రికవరీ చేసిన భూములకు శాశ్వత హద్దులు ఏర్పాటు చేయాలి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మరెక్కడా జరగని విధంగా హుజురాబాద్‌లో జలవనరుల భూకబ్జాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ అధికారులు ఏకకాలంలో సమన్వయంతో పనిచేసేలా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అప్పుడే కబ్జాలను అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ విచారణలో ఇరిగేషన్ ఏఈలు సునీత, ప్రీతితో పాటు వర్క్ ఇన్‌స్పెక్టర్ సందీప్, లష్కర్లు భాస్కర్, మొగిలి, రవి పాల్గొన్నారు.

## పటాన్‌చెరు నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్

● శుభాకాంక్షలు తెలిపిన మాదిరి ప్రిథ్వీరాజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** పటాన్‌చెరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీ ప్రభాకర్ ని బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ పటాన్‌చెరు డివిజన్ లోని శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీ ప్రభాకర్ సేవలు మరింత విశిష్టంగా కొనసాగాలని ఆకాంక్షించారు. డీఎస్పీ ప్రభాకర్ కి పుష్పగుచ్ఛం అందజేసి, ప్రజాసేవ మరియు శాంతిభద్రతలో ఆయనకు పూర్తి సహకారంతో ముందుకు నడిపేందుకు తమ వంతుపూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే తన బలం అని మరోసారి నిరూపించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

● ఎక్కడ ఉన్నా నాయకుడు అంటే తన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** జోగిపేట్ మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ముఖ్య నాయకులు చిలుక నవీన్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు చేస్తున్న అన్యాయాలను ప్రశ్నిస్తే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం మాపై అక్రమ కేసులు పెట్టిస్తూ శునకానందం పొందుతున్నారు, అక్రమంగా తన పై బనాయించిన కేసు గురించి ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే FIR బుక్ చేస్తున్న పోలీసు అధికారులు,తన మీద కేసు అయిందని జోగిపేట పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ రావడంతో వారి అభిమాన నాయకులు చంటి క్రాంతి కిరణ్ పార్టీ కార్యక్రమాల్లో భాగంగా అమెరికా లో బిజీగా ఉన్న ఒక్క మెసేజ్ చేయగానే ఫోన్ చేసి తనకు ధైర్యం చెప్పి అన్నిటికి నేనున్నా తమ్ముడు అని, లీగల్ అడ్వకేట్ ని పంపించి నాకు సపోర్ట్ గా నిలబడ్డారు.గత మూడు రోజుల నుండి నాకు ఫోన్ చేస్తూ ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటూ నాకు అండగా నిలబడిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్, తను ఒక్క ఫోన్ చేయగానే గత మూడు రోజులుగా తనతో స్టేషన్ కి వచ్చి సపోర్ట్ గా ఉంటూ ధైర్యాని ఇచ్చిన ఆత్మీయ మిత్రులు జోగిపేట్ మండల బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పవన్ బదేన, రజినీకాంత్, కృష్ణ గౌడ్ మరవెల్లి, మహమ్మద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమం నుండి పెద్దాయన కె సి ఆర్ ని చూస్తున్నము, ఆయనే మాకు ఆదర్శం,ఇలాంటి కేసులు ఎన్ని పెట్టిన భయపడే ప్రసక్తే లేదు.ఈ రాక్షస ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నే ఉంటాం,పోరాటాలు చేస్తూనే ఉంటాం అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# శిథిలావస్థలో కేసీ క్యాంపు క్వార్టర్లు

● ఖాళీ చేయని నివాసితులు, ప్రమాద భయం!



**హుజురాబాద్,మే 27(పీసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్‌లోని ఇరిగేషన్ శాఖకు చెందిన కేసీ క్యాంపు క్వార్టర్లు, 40 ఏళ్ల క్రితం ఉద్యోగుల నివాసం కోసం నిర్మించబడ్డాయి. కాలక్రమేణా ఉద్యోగులు పదవీ విరమణ చేయడం, ఇరిగేషన్ శాఖ తరలిపోవడంతో ఈ క్వార్టర్లు ఖాళీ అయ్యాయి. ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరు కున్న ఈ క్వార్టర్లను తొలగించాలని సంబంధిత శాఖ నిర్ణయించింది.అయితే, ఇరిగేషన్ శాఖతో సంబంధం లేని కొన్ని కుటుంబాలు అక్రమంగా ఈ క్వార్టర్లలో నివాసం ఉంటున్నాయి. వర్షాకాలంలో పెచ్చులు ఊడి ప్రమాదాలకు కారణమవుతున్నప్పటికీ, అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసినా వారు పట్టించుకోవడం లేదు. కొందరు ప్రజాప్రతినిధుల మద్దతుతో అక్కడే కొనసాగుతున్నారు. ఇటీవలే కోర్టు నుంచి కూడా ఖాళీ చేయాలని నోటీసులు వెళ్లగా, చాలా కుటుంబాలు ఖాళీ చేశాయి. కానీ కొన్ని మాత్రం నోటీసులను లెక్కచేయడం లేదు. నీటి సరఫరా, విద్యుత్ సరఫరా నిలిపివేసినా వారు మొండిగా అక్కడే ఉంటున్నారు. కోర్టు నోటీసులకు కౌంటర్ కేసు వేయాలని ఆలోచిస్తున్నారే తప్ప, ప్రమాద తీవ్రతను గుర్తించడం లేదు.వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో శిథిలావస్థలో ఉన్న ఈ క్వార్టర్లు కూలి ప్రాణనష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. క్వార్టర్లలో నివాసం ఉంటున్న కుటుంబాలు తమ మొండితనాన్ని విడిచిపెట్టి వెంటనే ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### - బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్

**కరీంనగర్ జిల్లా,మే27(పీసీడబ్ల్యూ న్యూస్):** పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ పాలకుల తరహాలోనే విద్యార్థులకు కాంగ్రెస్ అన్యాయం చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేసి ముందుగా పేద బడుగు బలహీన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సుల సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయక, మరి కొంతమంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అదే విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర ఫీజుల వసూలు చేయలేక ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల సిబ్బందికి జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. విద్యార్థుల, కళాశాల యాజమాన్యం లను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. లోగడ టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులను హరి గోస పెట్టింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంతాలో కొనసాగుతున్నట్టు కనిపిస్తుందని , అధికారంలోకి వచ్చిన 18 నెల నుండి విద్యార్థుల ఉసురు పోసుకుంటుందని ఘాటుగా విమర్శించారు. రియంబర్స్మెంట్లు రాకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల ఫీజు బకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎన్నం ప్రకాష్ డిమాండ్ డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ , మెస్ చార్జీలు, బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అందరినీ ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆదివాసీలను గిరిజనులను అడవికి దూరం చేసేందుకే బసవరాజు ఎన్కౌంటర్...



● బ్రిటిష్ ప్రభుత్వం కంటే హీనంగా వ్యవహరించిన మోడీ ప్రభుత్వ చర్యలు ఖండించండి

● మావోయిస్టు శవాలనుచూసి భయపడుతున్న మోడీ ప్రభుత్వం.

**గోదావరిఖని,మే27(పీసీడబ్ల్యూ న్యూస్):** గోదావరి ఖనిలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీలను గిరిజనులను అటవీకి దూరం చేసి అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకే నరహంతక మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కేశవరావు అలియాస్ బసవరాజ్ దాదా ను ఇతర కామ్రేడ్స్ ను బూటకపు ఎన్కౌంటర్ పేరిట హత్య చేసింది. కుటుంబ సభ్యులకు కనీసం శవాలను కూడా ఇవ్వకుండా దహనం చేయడం అత్యంత పాషవికమైన చర్య. బ్రిటిష్ ప్రభుత్వం కూడా భగత్ సింగ్ ను ఉరితీత సమయంలో వ్యవహరించిన విధంగా మోడీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాల రాసింది. మరణించిన మావోయిస్టు శవాలయం చూసి మోడీ ప్రభుత్వం భయపడుతోంది. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బసవరాజు దాదా శవాన్ని ఇవ్వకుండా ఛత్తీస్గఢ్ ప్రభుత్వం మోడీ ప్రభుత్వం కలిసి ప్రజల గుండెలను గాయపరిచింది. ఈ విధానాలను భారత ప్రజలంతా ఐక్యంగా ఖండించాలని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆదివాసీ గిరిజనులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐ, రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ జిందం రాంప్రసాద్, జిల్లా నాయకులు జాడి దేవరాజ్ , గొల్లపల్లి చంద్రయ్య ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మీ కలువల రాయమల్లు, బాబన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యాషన్ షో పోస్టర్ ఆవిష్కరణ

**చిట్యాల,మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్లాం కింగ్ మరియు క్వీన్ సీజన్ మే31 వ గ్రాండ్ ఫైనల్ వరంగల్ లో జరిగే ప్యాషన్ షో వి ఈవెంట్స్ వారి అధ్వర్యంలో జరగబోతుంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మేడం గారిని రావాలని కోరడం జరిగింది అలాగే మేడం చేతుల మీదుగా ప్యాషన్ షో పోస్టర్ ఆవిష్కరణ కూడా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వి ఈవెంట్స్ CEO దుర్గ ప్రసాద్ ,కవి రచయిత మ్యాదరి సునీల్ , వి ఈవెంట్స్ కో ఆర్డనేటర్స్ శిరీష రెడ్డి సంధ్యలు పాల్గొన్నారు

# ఆన్ లైన్ ట్రేడింగ్ అంటూ రూ. 4 కోట్ల మోసం

**- అరెస్టు చేసిన కాజీపేట పోలీసులు**

**- ఎసిపి ప్రశాంత్ రెడ్డి**



**హనుమకొండ, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** అధిక వడ్డీ ఇస్తామని మోసం చేసిన ఘటన కాజీపేజీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కాజీపేట ఎస్ ఎస్ ఎస్ కాంప్లెక్స్ నందు 2022లో స్థాపించిన వీఐపీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కు చెందిన 'గ్లోబల్ అఫిలియేటెడ్ బిజినెస్'లో డబ్బులు పెట్టుబడి పెడితే 3 శాతం వడ్డి ఇస్తామని ఆశచూపి సుమారు 70 మంది నుంచి దాదాపు గా రూపాయలు 3 కోట్ల 70 లక్షల మోసం చేసినట్టు కాజీపేట ఏసీపీ తెలిపారు. మీరు అడినప్పుడు మీ డబ్బులు మీకు ఇస్తామని మాటిచ్చారు. మీ డబ్బులు ట్రేడింగ్ లో పెట్టుబడిపెట్టి లాభాలు ఇస్తామని కాజీపేట బ్రాంచ్ మేనేజర్ అయిన మందల కనకరాజు, కంపెనీ అధికారులు క్లబ్ ప్రెసిడెంట్ మెరుగు దీక్షిత్, డైరెక్టర్లు బాలకృష్ణ , కేఎల్ఎన్ రావు, గుమ్ముల సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, సంతోష్ పురని, సీఈఓ వినోద్ కుట్టేలు చెప్పగా అందరూ నమ్మి ఇన్వెస్ట్మెంట్ చేశామని బాధితులు చెప్పారు. అంతకు ముందే కంపెనీ లావాదేవీలు సక్రమంగా లేవని వారి హెడ్ ఆఫీసుపై ఈడీ అధికారులు దాడి చేసి కంపెనీ యజమాని అయిన వినోద్ కుట్టే, వారి కుటుంబ సభ్యులపై కేసులు నమోదు చేసిన పెట్టుబడి పెట్టిన వారి డబ్బులు ఇవ్వకపోయేసరికి ఆరూరి రాజయ్య అనే బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం మందల కనకరాజు, మెరుగు దీక్షితులను అరెస్టు చేసినట్టు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి విలేఖరుల సమావేశంలో తెలిపారు. కేసు చేదించిన కాజీపేట సి ఐ సుధాకర్ రెడ్డి, ఎసైలు వి. నవీన్ కుమార్, ఎస్.సర్వేశ్వర్, కానిస్టేబుల్లు కే. శ్రీనివాస్, సీహెచ్. శ్రీధర్, బీ.భాస్కర్, జీ.సునీల్ కుమార్, ఎమ్. వినయ్ కుమార్ లను ఏసీపీ అభినందిచారు.

# 'ది పవర్ ఆఫ్ త్రీ' క్యాంపెయిన్ ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్




**హైదరాబాద్, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ప్రముఖ ఆరోగ్య సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్, 'ది పవర్ ఆఫ్ త్రీ' పేరుతో దేశ వ్యాప్తంగా నూతన ప్రచారాన్ని మంగళవారం బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్‌లో క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ ఎండీ వరుణ్ ఖన్నా, గ్రూప్ సీఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ చీఫ్ సీఎస్ఎంఓ శలభ్ డాంగ్, గ్రూప్ సీఎంఓ డా.నిఖిల్ మాథూర్, జోనల్ హెచ్ సిఓఓ బిజు నాయర్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డా.కిరణ్ కుమార్ లు హాజరై ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ప్రచారం ద్వారా వేగ వంతమైన స్పందన, నిపుణులచే చికిత్స, సానుభూతితో కూడిన సేవలపై దృష్టిపెట్టి అత్యవసర వైద్య సేవల్లో దేశ వ్యాప్తంగా కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడం ఈ ప్రచార లక్ష్యం అన్నారు. భాగంగా కేర్ హాస్పిటల్స్ హైదరాబాద్ లోని అన్ని ఆసుపత్రులలో 5జీ అంబులెన్సులు ప్రారంభించినట్లు తెలిపారు.

# ఛలో మెట్ పల్లి పోస్టర్ ఆవిష్కరణ

**కోరుట్ల మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):**జూన్ 4వ తారీఖున కోరుట్ల ని యోజకవర్గం మెట్ పల్లి పట్టణంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబంధించిన పో స్టర్ ను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఆవిష్కరిం చడం జరిగింది. ఈయొక్క కార్య క్రమానికి మాల కుల బాంధవులం దరూ అధికసంఖ్యలో విచ్చేయాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు.

# త్యాగాల తల్లి అమ్మ రమాబాయి అంబెడ్కర్ 90వ వర్ధంతి

**● సింగూరు పూర్ణిమ పాండు**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,మే 27,(పీసీడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి దయారుగుడా అంబెడ్కర్ విజ్ఞాన కేంద్రంలో రమాబాయి తల్లీ 90 వ వర్ధంతి ఘనంగా జరిగాయి త్యాగానికి మరో రూపమే తల్లి అని సింగూరు పూర్ణిమ పాండు అన్నరు,పోతురాజు రమేష్ అధ్యక్షతన మహిళా సంఘాల ఆధ్వర్యంలో తల్లీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి తల్లికి గుర్తుగా అంబేద్కర్ పార్క్ లో చెట్లను నాటి తల్లికి ఘన నివాళులు అర్పించరు.అనంతరం సింగూరు పాండు మాట్లాడుతూ త్యాగమంటే తల్లి మాతా రమాబాయి అంబేడ్కర్ తన 4గురు పిల్లలను అంబేత్కర్ ప్రయాణంలో కోల్పోయింది. తన ఆరోగ్యాన్ని లెక్కచేయలేదు, కానీ ఆత్మ గౌరవాన్ని ఆత్మస్థయిర్యాన్ని కోల్పోలేదు, ఈ దేశంలోని కోట్లాది మంది మూగజీవులకు ప్రాణమయ్యింది.అమ్మ నీకు వందనం త్యాగాల తల్లి అందుకో నా ఇ పాదాభివందనలు మీ ఆశయ సాధనే మా లక్ష్యంగా ముందుకు సాగుతున్న మీ త్యాగం పై కోట్ల మంది బ్రతుకుతున్నారు తల్లి కార్యక్రమంలో బేగారి యాదమ్మ, పోతురాజు శోభ, భోగి మంజుల, కంకరా లక్ష్మమ్మ, మాదికుంట శేకుంతల, పోతురాజు హేమలత, మేకల లలిత, పోతురాజు ఉమా, పోతురాజు శ్రీలత, పసులది లక్ష్మమ్మ, నిత్య,జ్ఞానమలా ధారణ కార్య నిర్వాహకులు మరియు అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొని తల్లినీ స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు.

# ఆంధ్ర రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

**● దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా**

**రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్ మాదిగ**



**ఖమ్మం,మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రాష్ట్రంలో రాక్షస రాజ్యం నడుస్తోందని దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసిన. దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వరాజ్యం వచ్చి 76 సంవత్సరాలు అవుతున్నప్పటికీ కూడాను దేశంలో మరియు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో దళిత మైనార్టీ యువకులపై నడిరోడ్డు మీద ఇద్దరు సిఐలు కానిస్టేబుల్స్ గుంటూరు జిల్లా తెనాలిలో దళిత మైనార్టీ యువకుల్ని నడిరోడ్డుపై పబ్లిక్ చూస్తుండగా చితకబాదిన ఇద్దరు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లను సస్పెండ్ చేసి చట్టపరమైన విచారణ జరిపించి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ.దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టులలో నూతనో తేజాన్ని నింపిన హెచ్ 143 రాష్ట ఉపాధ్యక్షులు లెనిన్

**● మే 31 హైదరాబాదులోని రజితోత్సవ వేడుకలు విజయవంతం చేయండి**

**● తొర్రూరు గడ్డ -హెచ్ 143కి ప్రధాన అడ్డ**

**● రజితోత్సవల పోస్టర్ల విడుదల**

**తొర్రూరు ప్రతినిధి,మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు గడ్డపైన టీజేఎఫ్ రజితోత్సవ శంఖారావం మోగింది. మంగళవారం తొర్రూరు పట్టణంలోని అతిథి గృహంలో ఒక అపురూప ఘట్టానికి వేదికగా మారింది. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్ )ప్రస్థానంలో 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న రజితోత్సవ వేడుకల పోస్టర్ తొర్రూరు గడ్డపై అంగరంగ వైభవంగా జర్నలిస్టులలో ఉత్సాహాన్ని నింపుతూ కనుల పండుగగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి యు డబ్ల్యూ జే, హెచ్ 143 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ జర్నలిస్టులలో నూతన ఉత్సాహాన్ని పెంచుతూ తనదైన శైలిలో ప్రసంగించారు. వారి మాటలు దేశానికి నాలుగో స్తంభమైన ప్రత్యేక రంగం విలువలను కాపాడుతూ స్ఫూర్తిని రగిలించాయి. ఐకమత్యమే మహాబలం అన్న చందంగా జర్నలిస్టుల యూనియన్ మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై తన సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని చాటి చెప్పారు. వారు ఉత్సాహంగా ప్రసంగిస్తూ ఉన్న విధానాన్ని చూస్తే ఆ ప్రాంతమంతా జర్నలిస్టుల గుండెల్లో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లుగా అయింది. ఈ సందర్భంగా మే 31 శనివారం హైదరాబాదులోని సుందరమైన జలవిహార్ లో అత్యంత వైభవంగా జరగనున్న టీజేఎఫ్ రజితోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని లెనిన్ పిలుపునిచ్చారు. అందరి సమిష్టి కృషితో ఈ వేడుకలను చరిత్రలో నిలిచిపోయే విధంగా తొర్రూరు గడ్డపై ఉన్న జర్నలిస్టులందరూ విజయవంతం చేసేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.



# సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద సిపిఎమ్ పార్టీ ఆద్వర్యంలో మహా ధర్నా

**● ప్రజల అభిప్రాయం లేకుండా బలవంతపు భూ సేకరణ ఎట్లా చేస్తారు...?**

**● 2013 భూ సేకరణ చట్టం ప్రకారంమే సేకరించాలి**

**● ప్రజల గోడు వినని ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలా అవుతుంది**

**● ఇది ముమ్మాటికి రాక్షస ప్రభుత్వమే**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసి పేద ప్రజలను అన్యాయం చేస్తారా?భూముల కోల్పోయిన రైతులు నిరాశ్రయులైతే వారి జీవనం ఎట్లా?నిమ్జ్ లో భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 120 గజాల ప్లాట్ ఇవ్వాలి2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులు, కూలీలకు పునరావాసం ఇవ్వాల్సిందేభూముల విలువలు సవరించకుండా వేసిన నోటిఫికేషన్స్ రద్దు చేయాలిబలవంతపు భూ సేకరణ ఆపాలి లేని పక్షంలో భూమికి భూమి ఇవ్వాలిప్రజల గోడు వినలేని ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కానే కాదుముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సీపీఎం, ప్రతిపక్ష నాయకులను అరెస్టులు చేయడం దుర్మార్గం.పాలకులు ఎప్పుడూ పెద్దల పక్షమే. ఎర్రజెండ సీపీఎం పేదలకు అండగా నిలుస్తదిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ సంగారెడ్డిలో పట్టణంలో రైతులు, నిర్వాసితులతో సిపిఎం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు వెంకట్రా ములు, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్ చందర్, అతిమెల మానిక్, సాయిలు, నర్సింలు తది తరులు పాల్గొన్నారు.

# 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించిన ఎమ్మెల్యే

**● యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు**



**తొర్రూర్ ప్రతినిధి,మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలనిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలనురాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కృషి ప్రధానంగా నిలిచింది.ఈ సందర్భంగా ప్రసంగించిన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాలకుర్తి విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని అన్నారు. పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు అని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మా పాలకుర్తినియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది. ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వానికి మా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని పేర్కొన్నారు.ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషం. ఇది నియోజకవర్గ భవిష్యత్తు తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.. అన్ని ప్రాంతాల ప్రజలు, విద్యార్థులతల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ప్రాజెక్టుకు సాధి ంచిన ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతూ, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు..

# పేదల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**● వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**




**హనుమకొండ, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితో పని చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్, వేలేరు, కాజీపేట మండలాలకు సంబందించిన 18మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.18లక్షల 02వేల 088రూపాయల విలువగల చెక్కులను, ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబదించిన 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.12లక్షల 75వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలోనే నిరుపేద వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన పేదలకు అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచు కుంటున్నట్లు తెలిపారు. మీ అందరి సహకారంతో రానున్న రోజులలో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడివోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాకి చొక్కాలోని ప్రయత్నం - కద్దర్ చొక్కాలో నెరవేర్చిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు


- **ప్రజా ప్రభుత్వంలో పటిష్ట భవిష్యత్ కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**
- **నాడు ఉద్యోగం ఇవ్వలేనని చెప్పిన అధికారులతో నేడు ప్రత్యేక జీఓ కల్పించిన నాయకుడు నాగరాజు**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే నాగరాజు**
- **17 ఏళ్ల నిరీక్షణలో సుదీర్ఘ ప్రయాణం అనంతరం తన వద్ద పనిచేసిన అంగరక్షుడి కుటుంబానికి న్యాయం చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ, మే 27(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పోలీస్ నిర్వహణ ఉన్న క్రమంలో వారు ఎస్ఐగా చేసిన సమయంలో తన వద్ద వ్యక్తితో అంగరక్షకుడిగా ఉన్న భూక్య భీమ్ సింగ్ ఆనాడు 1996 లో తడ్వాయి ఎన్కౌంటర్ వీరమరణం పొందారు.తన కుటుంబానికి న్యాయం చేయాలని గత పదేళ్లలో విశ్వ ప్రయత్నాలు చేసిన అందని ద్రాక్షగా మిగిలి పోయిన వారికి నేడు స్వయంగా శాసన సభ్యునిగా ఎన్నికై తన వద్ద పనిచేసిన భీమ్ సింగ్ కుటుంబానికి న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఒప్పించి ఆనాడు ఏ అధికారి అయితే ఫైల్ తిరస్కరించాడో నేడు ఆ అధికారితోనే ప్రత్యేక జీఓ ద్వారా మంగళవారం భీమ సింగ్ కూతురు చి.భూఖ్య రాజశ్రీ కి వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం అందించేలా విశ్వ ప్రయత్నాలు చేసి, మంగళవారం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని రాజశ్రీ అందుకున్నారు. మొదటి నుంచి అన్ని తానే సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు కృషికి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు%ా%సగటు మనిషి జీవితంలో ఎన్నో స్థానాలు, పరిస్థితులు, ప్రభావాలు ఉన్నప్పటికీ కాలం మారిన తన వద్ద పనిచేసిన వ్యక్తికి 17ఏళ్ల క్రితం జరిగిన ఘటన గుర్తుంచుకొని కష్టం తీర్చడం పట్లభీమ్ సింగ్ గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, హర్షం వ్యక్తం చేశారు.భీమ్ సింగ్ ఎన్కౌంటర్ లో మరణించిన తరువాత వారి సతీమణి పక్షవాతంలో 7 ఏళ్లుగా చికిత్స పొందుతున్న సమయంలో తనవంతు సహాయాన్ని అందించారు.అటు తండ్రి,తల్లి మరణం తర్వాత ఒంటరిగా మిగిలిన రాజశ్రీ ఆఫీసులో చుట్టూ అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన ఆమెకి నేడు ఒక కన్న తండ్రిలా అండగా నిలిచి,చదువులో అన్నగా నేడు ఉద్యోగం ఇప్పించడంలో దేవుడిగా అండగా నిలిచిన ఎమ్మెల్యే నాగరాజు కి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

# ఎన్టీఆర్ ఓ రాజకీయ సంచలనం

- **భారత రాజకీయాల్లో చెరగని ముద్ర**
- **ఎన్టీఆర్ చరిత్ర భవిష్యత్ తరాలకు ఆదర్శం**



**విజయవాడ,మే27:** భారత రాజకీయాల్లో చిరస్మరణీయమైన పాత్ర పోషించిన దురంధురడు దివంగత నందమూరి తరాకరామావు. ఉమ్మడి ఎపిలో రాజీయ పార్టీ పెట్టి అద్భుతమైన పాలనతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అజరామరుడు ఎన్టీఆర్. ఆయన ఓ వ్యక్తి కాదు శక్తి.. ఆయన ఓ సాహస శక్తి. ఆయనొక సంచలనం, తెలుగువాడి విశ్వరూపం. ఆయన ఆత్మగౌరవ నినాదం తెలుగుజాతి గుండెల్లో నేటికీ మారుమోగుతూనే ఉంది. మనం ఎక్కడ పుట్టాం, ఎలా పుట్టామన్నది ముఖ్యం కాదు. ఆ ప్రాంతానికి, ఆ జాతికి ఏం చేశాం, వారిలో ఎంత స్ఫూర్తిని నింపామన్నది ముఖ్యం. అలాంటి కారణ జన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్. జీవితాంతం అలానే నడిచి, నడిపించి రాజకీయాలను కొత్త మలుపు తిప్పిన అపర మేధావి. ఎన్టీఆర్ ఏ నిర్ణయం తీసుకున్నా అది జనహితమే... అదో సంచలనం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగువారి ఆశలను, ఆశయాలను బాగా ప్రభావితం చేశారు. రాజకీయ, సినీరంగంపైనే కాదు.. యావత్ తెలుగు నేలపై ఎన్టీఆర్ పేరు చెరగని సంతకం అని చెప్పక తప్పదు. ఆయన రాజకీయంగా వేసిన ప్రతి అడుగూ ఓ సంచనలమే. పేదలకు పట్టెడన్నం పెట్టాలని తీసుకున్న నిర్ణయమే కిలో రెండు రూపాయల బియ్యం. అయితే ఎంతగా ఆయన పేదల కోసం పనిచేశారో..అంతగా సొంత మనుషుల చేతిలో దగాపడ్డారు. అల్లుడు చంద్రబాబే ఆయనకు వెన్నుపోటు పొడిచారు. అధికారాన్ని లాగేసుకున్నారు. అందుకు ఆయన తనయులను పావులుగా వాడుకున్నారు. దానికి అధికార మార్పిడి అన్న ముసుగేశారు. ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం చేసే నాటికి రాష్ట్రంలో రాజకీయ శూన్యత, అస్థిరత్వం నెలకొని ఉన్నాయి. తెలుగు జాతికి, భాషకు గుర్తింపు లేకుండా పోయింది. ఆనాటి ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఏడాదికి నలుగురు ముఖ్యమంత్రులను మారుస్తూ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని హస్తినాపురంలో అణాపైసలకు అమ్మకానికి పెట్టారు. ఆ నేపథ్యంలో 1982 మార్చి 29న న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీని ప్రకటించారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైంది. 9 నెలల పాటు అవిశ్రాంతంగా పల్లెలు, పట్టణాలు, నగరాలు కలియ తిరిగారు. జనం మైళ్లకు మైళ్లు నడుచుకుంటూ ఆ యుగపురుషుడిని ఒక్కసారి చూడాలని, ఆయన ప్రసంగం వినాలని అధిక సంఖ్యలో హాజరయ్యేవారు. సామాజిక న్యాయాన్ని, సంక్షేమ రాజ్యాన్ని ఉద్బోధించి ఉద్రూతలూగిస్తూ వారిలో ఆవేశం రగిల్చారు. నేడు దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నిటికీ ఎన్టీఆరే ఆద్యుడు. 'తెలుగుదేశం పిలుస్తోంది.. రా! కదలి రా!' అంటూ నినదించారు. చైతన్యరథమే వేదికగా జన సముద్రాలను తన ప్రసంగాలతో ఉప్పొంగిస్తూ ఊరడించేవారు. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' అని పిలుస్తూ ప్రజలను ఉత్సాహపరిచేవారు. తాను అధికారంలోకి రాగానే సంక్షేమ రాజ్యం స్థాపిస్తానని వాగ్దానం చేసి మాట నిలుపుకున్నారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లంటూ' నినదించారు. ఒకవైపు కాంగ్రెస్ పార్టీ ఉద్దండులు, మరోవైపు ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని అతి సామాన్య యువత ఎన్టీఆర్ తరపున ఎన్నికల రణరంగంలో నిలిచారు. ఆయన చేసిన ఈ సాహసం రాజకీయ రంగాన్ని ఒక కుదుపు కుదిపింది. 125 మంది పట్టభద్రులు, 28 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు, 20 మంది డాక్టర్లు, 8 మంది ఇంజనీర్లు, 47 మంది లాయర్లను తన అభ్యర్థులుగా రంగంలోకి దించారు. అభ్యర్థుల సగటు వయసు కూడా 47 సంవత్సరాల లోపే. తన సైన్యంలో యువరక్తానికి, విద్యావంతులకు, మహిళలకు, వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేశారు. 294 స్థానాలున్న అసెంబ్లీలో 202 స్థానాల్లో తెలుగుదేశం విజయఢంకా మోగించింది. కేవలం 9 నెలల్లోనే పార్టీని స్థాపించి, అధికారం చేపట్టి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకెక్కారు. ఆనాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా ఎన్టీఆర్‌ను గద్దెదించింది. దీంతో యావత్ దేశం స్పందించింది. దేశవ్యాప్తంగా ప్రజల నిరసనల హోరులో ఢిల్లీ పీఠం దద్దరిల్లింది. ఎన్టీఆర్ నెలరోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రై అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. తరతరాలుగా గ్రామాల్లో పెత్తనం చెలాయిస్తూ ప్రజలను పీడిస్తున్న మున్సబు, కరణాలు, పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేశారు. పాలనా వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడానికి మండల వ్యవస్థకు దేశంలోనే తొలిసారి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లను కల్పించారు. మహిళల కోసం పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 20శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, వృద్ధాప్య పెన్షన్, తెలుగుగంగ స్థాపన.. రూ.2కే కిలో బియ్యం, పేదలకు పక్కా ఇళ్లు, జనతా వస్త్రాల పథకం లాంటి అనేక విప్లవాత్మకమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారు. జాతీయస్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఒకతాటిపైకి తెచ్చి కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. దానికి ఎన్టీఆర్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. తెలుగుజాతి ఉన్నంతకాలం చరిత్ర పుటల్లో, జన హృదయాల్లో ఆయన చిరస్మరణీయుడుగా ఉంటారు.

# యువతే టార్గెట్‌గా 'సైబర్' రాకెట్



విదేశీ ఉద్యోగాల పేరున మోసాలు ఎన్నో సాగుతున్నాయి. ఈ ఉచ్చులోపడి వేలాది మంది విదేశాల్లో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. అక్కడ హింసలను భరించి వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటువంటి సైబర్ బానిసత్వంలో బాధితులైన వారిని కేంద్ర ప్రభుత్వం రక్షించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినాసరే చాపకింద నీరులా ఈ సైబర్ బానిసత్వ రాకెట్ అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్, బ్యాంకాక్, మయన్మార్ వంటి దేశాల్లో సాగుతుండడం విశేషం. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం వస్తుందని, ప్రతినెలా లక్ష రూపాయలు వస్తాయని ఏజెంట్లు ఆశ చూపించడంతో తెలంగాణకు చెందిన కొంతమంది యువకులు దగాపడ్డారు. మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగామారి బలవంతంగా సైబర్ వెట్టి చాకిరీకి గురవుతున్న 2000 మందికి ఇటీవల కేంద్రం చొరవతో విముక్తి లభించడం విశేషం.బాధితుల కథనం ప్రకారం ఏజెంట్లు ముంబై మీదుగా బ్యాంకాక్‌కు విమానంలో తరలించారు. అక్కడ నుంచి పొరుగుదేశాలకు అక్రమ రవాణా చేశారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని ఎన్ఆర్ఐలను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు సాగించేలా వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ క్రైమ్ శిక్షణకోసం భారతీయులను లావోస్‌కు పంపిన దాఖలాలు కూడా బయటపడ్డాయి. అంతర్జాతీయ సైబర్ బానిసత్వ రాకెట్‌లో ఇద్దరు ప్రధాన నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేయగలిగింది. ఈ ఇద్దరు నిందితుల్లో ఒకరు గుజరాత్‌కు చెందిన హితేష్ అర్జున సౌమ్య కాగా, మరొకరు హైదరాబాద్‌కు చెందిన కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్. కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్‌ను మే 19న కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. లుక్ అవుట్ నోటీస్ ప్రకారం లావోస్ నుండి వచ్చిన తరువాత అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. హితేష్ అర్జున సౌమ్యను ఢిల్లీలో అరెస్టు చేయగలిగారు.హోం మంత్రిత్వశాఖ సమన్వయంతో సైబర్ బానిసత్వానికి గురైన అనేక మంది బాధితులతో అతను ఇటీవల మయన్మార్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కంబోడియా, మయన్మార్, లావోస్‌ల్లోని అక్రమ సైబర్ కాల్ సెంటర్ల నుంచి రక్షించబడిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం. బాధితుల్లో కొందరిని థాయ్‌లాండ్‌లో ఒక్కొక్కరిని 5000 డాలర్లకు అమ్మేయడం కూడా జరిగింది. తెలంగాణకులోని కొహెడ్‌కు చెందిన బాధితుడు తన అనుభవం చెబుతూ బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో మంచి జాబ్ ఉందని ఏజెంట్ నమ్మించాడని, తీరా అక్కడకు వెళ్లాక రోజుకు 16 గంటల పని అప్పచెప్పారని, పని చేయడానికి మొండికేయగా, అక్కడున్న చైనీయులు తన పాస్‌పోర్టు గుంజుకున్నారని, చివరకు అక్కడున్న ఆర్మీ వాళ్లకు తాము దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించగా జైలు పాలయ్యానని వాపోయాడు. ఇదే విధమైన మోసంతో సుమారు ఐదు వేల మంది భారతీయులు కాంబోడియాకు వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. మోసగాళ్లు వీరిచే బలవంతంగా చట్టవ్యతిరేక సైబర్ నేరాలు చేయిస్తూ స్వదేశంలోని భారతీయుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.కాంబోడియా వేదికగా జరుగుతున్న ఈ స్కామ్‌లో బాధితులను బలవంతంగా దింపుతున్నారు. తాము కేంద్ర ప్రభుత్వ అధికారులుగా నటించి వారిచే సైబర్ నేరాలు చేయిస్తున్నారు. మహిళల పేర్లు, నకిలీ ఫోటోలతో తమతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు ఓపెన్ చేయించి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజూ టార్గెట్లు విధించేవారని, అవి నెరవేర్చని వారికి భోజనం కూడా పెట్టేవారు కాదని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌తోపాటు వివిధ డేటింగ్ యాప్‌ల్లో మహిళలవలే తమతో నటింపచేస్తూ భారతీయులను నమ్మిస్తున్నారని, వారి నుంచి క్రిప్టో పెట్టుబడుల పేరిట డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. కాంబోడియాలో ఈ విధంగా దాదాపు 5 వేల మంది భారతీయ నిరుద్యోగులు చిక్కుకున్నారని దర్యాప్తు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదే విధంగా మయన్మార్‌లో సైబర్ క్రైమ్ రాకెట్ సాగుతోంది. బాధితులను సోషల్ మీడియా ద్వారా సంప్రదించి థాయిలాండ్, ఇతర తూర్పు ఆసియా దేశాలకు ఉద్యోగాల పేరిట పంపుతున్నారు. పర్యాటక వీసాలపై ఏజెంట్లు మయన్మార్ సరిహద్దుల వరకు తీసుకెళ్తున్నారు. అక్కడనుంచి పడవల్లో నదులు దాటించి చివరికి సాయుధ తిరుగుబాటు దారుల నియంత్రణలో ఉన్న ప్రాంతాల్లో దింపుతున్నారు. అక్కడ నుంచి బాధితులకు తీరని నరకయాతన సాగుతోంది. పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని బందీలుగా ఉంచుతున్నారు. చెప్పినపని చేయకుంటూ అవయవాలను తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా మయన్మార్ సైబర్ క్రైమ ఇరుక్కున్న 60 మంది భారతీయులను మహారాష్ట్ర పోలీస్ సైబర్ విభాగం రక్షించగలిగింది. ఈ కేసుకు సంబంధించి ఒక విదేశీయుడితో సహా ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసింది. ఇదిలా ఉండగా ఉత్తరాది కేంద్రంగా సైబర్ నేరాలు చేసే సూత్రధారులకు సహాయం చేసే పాత్రధారులు హైదరాబాద్ నగరంలో కూడా ఉంటున్నారు. బోగస్ వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఇవ్వడం ద్వారా సహకరిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్‌హోమ్ అన్న పేరుతో స్కామ్ నడుస్తుండడం ఇటీవలనే బయటపడింది. ఇందులో ప్రధాన పాత్ర వహించిన నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం ద్వారా రోజుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటోందని నమ్మిస్తున్నారు. అంతేకాదు తమ వద్ద కొన్ని స్కీమ్‌లు ఉన్నాయని పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు.

# పకడ్బందీగా సినిమా హాళ్ల నిర్వహణ

**• ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలి • సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్‌కు పవన్ సూచన**



**అమరావతి,మే27:** రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని... ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు..సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు, ఈ క్రమంలో తమ శాఖ ద్వారా చేపట్టిన చర్యలను, తాజా పరిణామాలను ఉప ముఖ్యమంత్రికి రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఈ సందర్భంగా తెలుగు చిత్ర రంగంలో సినిమా హాళ్ల బంద్ ప్రకటనలు వెలువడటానికి గల నేపథ్యం, ఆ నలుగురు ప్రమేయం, తమకు సంబంధం లేదని ఇద్దరు నిర్మాతలు ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లాలోనే తొలుత బంద్ ప్రకటన వెలువడటం... తదితర అంశాలు చర్చకు వచ్చాయి. బంద్ అంశంపై చేపట్టిన విచారణ పురోగతిని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వివరించారు. బంద్ ప్రకటన వెనక జనసేన నాయకుడు ఉన్నారని ఒక నిర్మాత మీడియా ముందు ప్రకటించిన విషయంపైనా చర్చించారు. ఈ ప్రకటన వెనక ఒక సినీ నిర్మాత, సినిమా హాళ్లు కలిగిన ఒక రాజకీయ నాయకుడి ప్రమేయం ఉన్నాయని సినిమా వర్గాలు చెబుతున్న క్రమంలో ఈ కోణంలో కూడా విచారణ చేయించాలని పవన్ కళ్యాణ్ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి సూచించారు. సినిమా రంగంలో అవాంఛనీయమైన పరిస్థితులకు కారణమైన బంద్ అనే ప్రకటన వెనుక గల కారణాలు తెలుసుకోవాలన్నారు. ఇందుకు కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దన్నారు. నిర్మాతలను కావచ్చు, నటు-లను కావచ్చు, దర్శకులను కావచ్చు... బెదిరింపు ధోరణిలో దారికి తెచ్చుకొని వ్యాపారాలు సాగించాలనుకొనే అనారోగ్యకర వాతావరణానికి తావు ఇవ్వకుండా సినిమా వ్యాపారం సాగించే ప్రోత్సాహకర పరిస్థితులను ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు.

# షష్టిపూర్తి ఓ ఫ్యామిలీ డ్రామా




**• దర్శకుడు పవన్ ప్రభ వెల్లడి**

డా. రాజేంద్ర ప్రసాద్, నటి అర్చన ప్రధాన పాత్రల్లో రూపేశ్ హీరోగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై పవన్ ప్రభ తెరకెక్కించిన చిత్రం 'షష్టిపూర్తి'. ఈ మూవీలో ఆకాంక్ష సింగ్ ప్రధాన పాత్రను పోషించారు. ఈ సినిమాను మే 30న విడుదల చేయబోతోన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు పవన్ ప్రభ మూవీ విశేషాలను మీడియాకు వివరించారు. షష్టిపూర్తి' గురించి చాలా చోట్ల తిరిగాను. ఇళయరాజా గారు కావాల్సిందే అని ముందు నుంచీ ఫిక్స్ అయ్యాను. ఇళయరాజా గారు ఎలా వస్తారు? అని చాలా మంది అంటుండేవారు. ఫ్యామిలీ డ్రామాకు ఎక్కువ క్యాస్టింగ్ కావాల్సి ఉంటుంది. ఇలాంటి చిత్రాలకు డేట్లు- అడ్జస్ట్ అవ్వాలి. షూటింగ్‌కి టైం పడుతుంది. కానీ నేను ఈ సినిమానే చేయాలని ఫిక్స్ అయ్యాను. అందుకే ఇన్నేళ్లు పట్టింది. మాది చాలా పెద్ద ఉమ్మడి కుటుంబం. నాకు అందరి ప్రేమ తెలుసు. తాతయ్య, అమ్మమ్మ, నానమ్మ, పిన్నమ్మ, పెద్దమ్మ, మేనత్త ఇలా అందరి మధ్య పెరిగాను. కానీ ఇప్పుడు కొందరికి అమ్మానాన్నలు కూడా బరువు అవుతున్నారు. నడి రోడ్డు మీద వారిని వదిలేస్తున్నారు. అమ్మానాన్నల గొప్పదనాన్ని, ప్రేమ విలువను చెప్పాలనే ఉద్దేశంతోనే 'షష్టిపూర్తి'ని తీశాను. షష్టిపూర్తి' విషయంలో నేను ముందు నుంచీ చాలా క్లారిటీతో ఉన్నాను. రాజేంద్ర ప్రసాద్ గారు, అర్చన గారిని నేను మళ్లీ రెండో టేక్ అని అడగాలంటే ఎంత ధైర్యం కావాలి. ఎందుకు అని వారు ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పేలా, క్లారిటీ- ఇచ్చే స్థాయిలో నేను ప్రిపేర్ అవ్వాలి. అసలు వాళ్లు ఎలా చేయాలో చెప్పే స్థాయిలో నేను ఉండాలి. వాళ్లని యంగ్ లుక్‌లోకి తీసుకెళ్లి.. మళ్లీ ఓల్డ్ లుక్‌లోకి తీసుకు వచ్చాను. ఓ స్ట్రిక్ట్ మదర్ ఎలా ఉంటారో అలానే చూపించాను. ఓ జోవియల్ ఫాదర్ ఎలా ఉండాలో అలా రాజేంద్ర ప్రసాద్ గారిని చూపించాను.పాటల సిట్యువేషన్‌ను తీసేసి కథను చెప్పమని ఇళయరాజా గారు అన్నారు. ఎక్కడ పాట రావాలో నేను చెబుతాను అని ఆయనే చెప్పారు. ఇక ఫస్ట్ కంపోజిషన్ కోసం మళ్లీ వెళ్లాం. సిట్యువేషన్ చెప్పిన వెంటనే హార్మోనియం మీద పల్లవి ప్లే చేసి వినిపించారు. 'ఇది సరిపోతుందా? మీరు ఆశించినట్టుగా ఉందా? ఇంకా ఏమైనా -చేద్దామా?' అని ఇళయరాజా గారు అన్నారు. ప్రతీ పాటకు మాకు ఎన్నో ఆప్షన్స్ ఇచ్చారు. అన్ని పాటల్ని క్షణాల్లో కంపోజ్ చేసి ఇచ్చారు. చైతన్య ప్రసాద్ , రెహమాన్ , కీరవాణి ఈ చిత్రానికి మంచి పాటలు రాశారు. రూపేశ్, ఆకాంక్ష ఇద్దరూ అద్భుతంగా నటించారు. రూపేశ్ కారెక్టర్‌లో చాలా షేడ్స్ ఉంటాయి. ఆకాంక్ష అచ్చమైన తెలుగమ్మాయి పాత్రలో కనిపిస్తారు. ఆమె పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. ఈ సినిమా తరువాత ఆమెకు మరింత మంచి భవిష్యత్తు ఉంటుంది. 'షష్టిపూర్తి' అనేది పూర్తిగా కల్పిత చిత్రమే. ఇందులో ఉండే పాత్రల్లా బయట బతకలేరు. రాజేంద్ర ప్రసాద్ గారు పోషించిన పాత్ర బయట కనిపించదు. ఇలాంటి కథను నమ్మి పెట్టుబడి పెట్టడం అంటే మామూలు విషయం కాదు. మనం కథను చెప్పేటప్పుడు.. మనం ఏం ఫీల్ అవుతామో.. అవతల ఉన్న నిర్మాత కూడా అదే ఫీల్ అయితే సినిమా ముందుకు వస్తుంది. ఇలాంటి చిత్రాల్ని డైరెక్ట్ చేయడం కంటే ప్రొడ్యూస్ చేయడం కష్టం. మంచి ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామాగా మా 'షష్టిపూర్తి' రాబోతోంది. కొన్ని రోజుల పాటు- ఈ చిత్రం అందరినీ వెంటాడుతూ ఉంటుంది. నా చిత్రం పెరుగన్నం లాంటిది. సెన్సార్ వాళ్లు మా చిత్రానికి ఒక్క కట్ కూడా చెప్పలేదు.

## నమ్మి కథ చెబితే లీక్ చేశారు.. సందీప్ వంగా పోస్ట్ వైరల్



అర్జున్ రెడ్డి, యానిమాల్ వంటి సినిమాలతో సంచలన విజయాలను సొంతం చేసుకున్నారు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. ఈ సినిమాలు ఇటు టాలీవుడ్, అటు బాలీవుడ్ ఇండస్ట్రీలను షేక్ చేశాయి. భారీ కలెక్షన్స్ రాబట్టి షాకిచ్చాయి. దీంతో ఇప్పుడు సందీప్ తీయబోయే సినిమాలపై అందరికీ అసక్తి నెలకొంది. ఈ క్రమంలో సందీప్.. ప్రభాస్ తో స్పిరిట్ అనే సినిమా తీయబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడెక్షన్ పనులు జరుగుతున్నాయి. నటీనటులను ఎంపిక చేసే పనిలో మేకర్స్ ఉన్నారు.అయితే, ఈ మూవీ స్టోరిని లీక్ చేశారంటూ అరోపిస్తూ సందీప్ వంగా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తాను నమ్మి ఒకరికి కథ చెబితే లీక్ చేశారని చెప్పారు. తాను ఒక యాక్టర్ కి కథ చెబితే వారు దాన్ని లీక్ చేశారని.. తన నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయారని సందీప్ వంగా పేర్కొన్నారు. కాగా, ఇటీవల ఈ సినిమాలో నటించనున్న హీరోయిన్ ను కూడా సెలక్ట్ చేశారు. ప్రభాస్ కు జోటడీగా బాలీవుడ్ హాట్ బ్యూటీ త్రిప్తి దిమ్రిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అంతకుముందు, దీపికా పడుకొణెను సంప్రదించగా.. ఆమె పలు కండీషన్లు పెట్టడంతో సందీప్ రిజెక్ట్ చేసినట్లు వార్తలు వచ్చాయి.

# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ

**• అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు**



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.



# యాక్షన్ సినిమాలు చూసే వారందరికీ 'భైరవం' నచ్చుతుంది

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెళ్తోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీగా నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గాడా సమర్పిస్తున్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ "తప్పకుండా విజయ్ పెద్ద హిట్ కొడతాడు. మనోజ్, రోహిత్, శ్రీను చాలా మంచి యా క్టర్స్. యాక్షన్ సినిమాలు చూసే వారందరికీ 'భైరవం' నచ్చుతుంది"అని తెలియజేశారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ "ఈ సినిమా కోసం మేము చాలా కష్టపడి ఇష్టపడి మీ అందరికీ ఒక మం చి సినిమా ఇవ్వాలని ఉద్దేశంతో చేశాం. డైరెక్టర్ విజయ్ సినిమాని చాలా కష్టపడి తీశారు.ఆయన హార్డ్ వర్క్ ప్రతి ఫ్రేమ్ లో కనిపిస్తుంది. ఈ సినిమా ఫైనల్ కట్ చూశాను. అదిరిపోయింది. మామూలుగా ఉండ దు. మే 30న మనందరికీ పెద్ద పండగ. ఆ పండగలో మీరందరూ భాగం కావాలని కోరుకుంటున్నాను"అని అన్నారు. నిర్మాత రాధామోహన్ మాట్లాడుతూ "ముగ్గురు హీరోలతో సినిమా చేయడం అంటే కొందరు భయపడతారు. నేను కూడా ముందు భయపడ్డాను. కానీ మాకు ముగ్గురు కూతుళ్లు ముగ్గురు అల్లుళ్ళు వచ్చినట్టుగా అనిపించింది. భైరవం సినిమా మా అంద రి కృషి ఫలితం"అని తెలిపారు. డైరెక్టర్ విజయ్ కనక మేడల మాట్లాడుతూ "సినిమాలో యాక్షన్ నెక్స్ లెవెల్ ఉంటుంది. శ్రీ చరణ్ నెక్స్ లెవెల్ ఆడియో ఇచ్చారు. మనోజ్, రోహిత్, సాయిలకు థాంక్యూ"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరోలు మంచు మనోజ్, నారా రోహిత్, నిర్మాత బెల్లంకొండ సురేష్, అతిథి శంకర్, ఆనంది, దివ్య, సంపత్ నంది, శ్రీచరణ్ పాకాల, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# పుష్ప పాత్రను మిస్ చేసుకున్నా: నారా రోహిత్

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహాద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహాద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.

